## మొదటి పాఠం

## الدرس الأول

### వస్త్రధారణ ఆదేశాలు

### أحكام اللباس

ఇస్లాం ధర్మం పరిశుభ్రత మరియు సౌందర్యా లను ప్రేమించు, ప్రోత్సహించు ధర్మం. ప్రతి ముస్లింకి (హద్దులో ఉండి) అందసౌందర్యాలను ప్రదర్శించే అనుమతి ఇవ్వడమే కాదు, ప్రోత్సహించినది కూడాను. అల్లాహ్ వస్త్రాలను (తయారు చేసుకునే సాధనాలను) సృష్టించినది, అచ్ఛాదనం మరియు అలంకరణ కొరకే: **ఓ ఆదము సంతానమా! మేము మీపై దుస్తులను అవతరింపజేశాము. అవి మీరు సిగ్గుపడే మీ శరీర భాగాలను కప్పుతాయి. మీ శరీర రక్షణకు, శోభకు సాధనంగా ఉంటాయి. అయితే భయభక్తులతో కూడుకున్న దుస్తులు ఇంతకన్నా మంచివి.** (ఆరాఫ్ 7: 26).

వస్త్రాధారణ విషయంలో ఏవి నిషిద్ధం అని స్పష్టమైన ఆధారం గలదో అవి తప్ప మిగితవన్నీ ధర్మసమ్మతమే. ఇస్లాం వస్త్రాధారణకు సంబంధించిన ఏదైనా ఒక ప్రత్యేక విధానాన్ని పరిమితం చేయలేదు. అయితే కొన్ని నియమనిబంధనలు మాత్రం తెలిపింది. ప్రతీ ముస్లిం వస్త్రాధారణలో అవి ఉండడం తప్పనిసరి. అవి ఈ విధంగా ఉన్నాయిః

1- శరీరంలో తప్పనిసరిగా దాచి ఉంచవలసిన భాగం మొత్తంపై వస్త్రం ఉండాలి. ధరించినప్పటికీ శరీరం కనబడునటువంటి పలచగా, లేదా శరీరావయవాల పరిమాణాన్ని తెలుపునటువంటి ఇరుకుగా ఉండకూడదు.

2- ముస్లిమేతరుల ప్రత్యేక వస్త్రాల మాదిరిగా ఉండకూడదు. అలాగే సమాజంలో చెడు కార్యాలకు పాల్పడే వారికి ప్రత్యేక చిహ్నంగా కూడా ఉండకూడదు. (వారు హీరో, హీరోయిన్ల పేరుతో పిలువబడేవారయినా, వేశ్యావృత్తి అవలంభించువారైనా, మరెవరైనా సరే).

3- వృదా ఖర్చులతో కూడినవై, గర్వహంకారం వ్యక్తమయ్యే విధంగా ఉండకూడదు.

పై నియమాలను పాటిస్తూ మనిషి తనకిష్టమైన తనకు అవసరమైన, తన సమాజంలో వాడుకలో ఉన్న ఏ దుస్తులైనా ధరించవచ్చు. దుస్తుల విషయంలో వచ్చిన నివారణలు, నిషిద్ధతలకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1- పురుషుల కొరకు బంగారం, పట్టు వస్త్రాలు నిషిద్ధం. అయితే అవి స్త్రీల కొరకు ధర్మసమ్మతమే. అలీ బిన్ అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీసులో ఉందిః ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్టు వస్త్రాన్ని తమ కుడి చెయిలో, బంగారాన్ని ఎడమ చెయిలో తీసుకొని:"**ఇవి రెండూ నా అనుచర సమాజంలోని పురుషుల కొరకు నిషిద్ధం**" అని చెప్పారు. (అబూ దావూద్ 4057, నిసాయి 5053).

కాని పురుషులు వారి అలవాటుగా తొడిగే ఉంగురం వెండిదై ఉంటే లేదా వెండి కలిసి ఉన్నట్లైతే అది తొడగడంలో అభ్యంతరం లేదు.

2- ప్రాణం గల చిత్రం ఉన్న వస్త్రాలుః అంటే మనుషులు, జంతువుల చిత్రాలు గల వస్తువులు ధరించడం యోగ్యం కాదు. అవి దుస్తులయినా, నగలయినా మరేవైనా సరే. ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖనం ప్రకారం, ఆమె బొమ్మలు గీసి యున్న ఒక దిండు కొన్నది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయటి నుండి వచ్చి దానిని చూడగానే తలుపు దగ్గరే ఆగిపోయారు. లోపలికి ప్రవేశించలేదు. ప్రవక్త ముఖంలో ఏదో ఇష్టం లేని చిహ్నాలు చూసి, ప్రవక్తా! నేను అల్లాహ్ వైపునకు తర్వాత ఆయన ప్రవక్త వైపునకు మరలుతున్నాను (క్షమాపణ కోరుకుంటున్నాను). నాతో జరిగిన తప్పేమిటో సెలవియ్యండి అని అన్నాను. అందుకు ఆయన "**ఈ దిండు సంగతేమిటి?**" అని మందలించారు. దీనికి మీరు ఆనుకొని కూర్చుంటారనే ఉద్దేశంతో నేను కొన్నాను అని చెప్పాను. అప్పుడు ప్రవక్త చెప్పారుః "**ఈ బొమ్మలు, చిత్రాలు చిత్రించేవారు ప్రళయదినాన శిక్షించబడుతారు. మీరు సృష్టించిన వాటిలో ప్రాణం పోయండి అని వారితో అనబడుతుంది**". మళ్ళీ చెప్పారుః "**ఏ ఇంట్లో బొమ్మలు, చిత్రాలు ఫోటోలు ఉంటాయో ఆ ఇంట్లో దైవదూతలు ప్రవేశించరు**". (బుఖారి/ 2105, ముస్లిం 2107).